**(DT 01)**

M.A. DEGREE EXAMINATIONS, NOVEMBER 2021.

First Year

Telugu

PRESCRIBED TEXT

Time : Three hours Maximum : 70 marks

అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయుము.

1. (a) ఈ క్రింది వానిలో ఒకదానికి సమగ్ర వ్యాఖ్య రాయండి. (10)

(i) అనిమిష కాంతయున్ నవలతాంత విభూషణ లీల

నల్లనల్లన వనకేళి లాలస విలాస గతింజను దెంచి ముందటం

గనియె మహాముని ప్రవరు ఁగౌశికు ఁగౌశిక చిత్తభీతి సం జనన మహాతపశ్చరణ సంయతచిత్తు

నిరస్తచిత్తుజున్.

(ii) సింగంబొకటితో గుహాంతరమునం జేడ్పాటు మై నుండి

మాతంగ స్ఫూర్జిత యూధ దర్శన సముద్యత్క్రోధమై వచ్చునో

జం గాంతర నివాసఖిన్నమతి నస్మత్సేనపై వీడె వచ్చెం గుంతీసుత

మధ్యముండు సమరస్థేమాభి రామాకృతిన్.

(b) ఈ క్రింది వానిలో ఐదింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు రాయడి. (10)

(i) పతుల కడనయునికి సతులకు ధర్మువు

(ii) తప్పఁబలుక నగునె ధార్మికులకు

(iii) కారణజన్మమైతను వికారము వచ్చిన ఁబెంపుదప్పునే

(iv) మనకుం బురి బాసట లేర యెవ్వరున్

(v) హరుని వాక్యము గానయదియేల తప్పు

(vi) కారుకొనియె గాఢ మంధకారము దిశలన్

(vii) పూర్వ జన్మకృతము ల్గాబోలు నీ నెయ్యముల్

(viii) కలకన్ ఘూర్ణిలు ఘోషమొక్కమొగిదిక్చ క్రంబులం గ్రమ్మినన్

(ix) చంకల బిడ్డ లూడిపడ సారసలోచన మాటలాడగన్

(x) మకరాంకుడు చేదువగలు మానడు చెలియా

2. (a) పాఠ్యభాగమాధారంగా నన్నయ కవితారీతులను పరిశీలించండి. (12½)

లేదా

(b) తిక్కన నాటకీయతను పాఠ్యభాగమాధారంగా సమీక్షించండి.

3. (a) పాఠ్యభాగమాధారంగా పాల్కురికి సోమన చిత్రించిన సామాజిక స్థితిగతులను పేర్కొనండి. (12½)

లేదా

(b) పాఠ్యభాగమాధారంగా శ్రీనాధుని వర్ణనా వైవిధ్యాన్ని వివరించండి.

4. (a) శుక్తిమతీకోలాహలుల కథ ఆధారంగా రామరాజభూషణుని శ్లేష రచనా చమత్కృతిని నిరూపించండి. (12½)

లేదా

(b) పాఠ్య భాగమాధారంగా చేమకూర వెంకటకవి కవితా సౌందర్యాన్ని పరిశీలించండి.

5. (a) కన్యాశుల్కంలోని 'అగ్నిహోత్రావధాన్లు' పాత్ర చిత్రణగావించండి. (12½)

లేదా

(b) కన్యాశుల్కంలోని సాంఘిక పరిస్థితులను సమీక్షించండి.

**(DT02)**

M.A. DEGREE EXAMINATION, NOVEMBER 2021.

First Year

Telugu

INTRODUCTION TO GENERAL LINGUISTICS

Time : Three hours　　　　　　　　　　　　Maximum : 70 marks

ఈ క్రింది వానిలో ఏవైనా ఐదు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

అన్ని ప్రశ్నలకు మార్కులు సమానం.

1. ద్రావిడ భాషా పునర్నిర్మాణాన్ని పేర్కొనండి.

2. భాషల వంశాను వర్గీకరణను గూర్చి తెల్పి, ఏదేని ఒక భాషా కుటుంబాన్ని గురించి వివరించండి.

3. భాషాధ్వనులు ఉత్పన్నమయ్యే విధానాన్ని విశదీకరించండి.

4. వర్ణ విజ్ఞానాన్ని వివరించి, వర్ణం – సవర్ణాలను గురించి తెలపండి.

5. పదాంశాన్ని తెల్పి, నైడా సూత్రాలను పేర్కొనండి.

6. వాక్య విజ్ఞానాన్ని నిర్వచించి, వాక్యగత పద నిర్మాణాన్ని పేర్కొనండి.

7. మాండలికాన్ని నిర్వచించి, మాండలిక భేదాలను పరిశీలించండి.

8. ఆదాన – ప్రదానాల ఆవశ్యకతను తెల్పి, సన్నిహిత ఆదానాలను గురించి వివరించండి.

9. ద్రావిడ భాషల్లో తాలవ్యీకరణ విధానాన్ని విశదీకరించండి.

10. ఈ క్రింది వానిలో నాల్గింటికి సంక్షిప్త సమాధానాలు రాయండి :

    (a) దక్షిణ ద్రావిడ భాషలు

    (b) చారిత్రక భాష

    (c) నామవాచకాలు

    (d) సర్వనామాలు

    (e) సినో టిబెటిన్ భాషా కుటుంబం

    (f) ధాతువాదం

    (g) దంత్యాలు – దంత్య మూలీయాలు

    (h) సంశ్లిష్ట వర్ణాలు.

———————

**(DT03)**

M.A. DEGREE EXAMINATION, NOVEMBER 2021.

First Year

Telugu

OUTLINES OF TELUGU LITERATURE

Time : Three hours Maximum : 70 marks

ఈ క్రింది వానిలో ఏవైనా ఐదు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

అన్ని ప్రశ్నలకు మార్కులు సమానం.

1. వాఙ్మయ, సారస్వత, సాహిత్య శబ్దాల పుట్టుపూర్వోత్తరాలను పేర్కొనండి.

2. నన్నయ ఆత్మీయతను నిరూపించండి.

3. శివకవుల సాహిత్యంలోని భాషాచ్ఛందస్సులను సమీక్షించండి.

4. తిక్కన కవితా శైలిని పరిశీలించండి.

5. భాస్కర రామాయణం కర్తృత్వాన్ని నిర్ణయించండి.

6. శ్రీనాథుని రచనలను సమీక్షించండి.

7. శ్రీకృష్ణ దేవరాయల యుగాన్ని స్వర్ణయుగమనుటలోని సార్థకతను తెలపండి.

8. మనుచరిత్రలోని ప్రవరుని గుణగణాలను విశ్లేషించండి.

9. ఈ క్రింది వానిలో నాల్గింటికి సమాధానాలు రాయండి :

   (a) భీమన

   (b) మాచన

   (c) అనంతామాత్యుడు

   (d) పిల్లల మర్రిపినవీరభద్రుడు

   (e) దగ్గుపల్లి దుగ్గన

   (f) నంది మల్లయ – ఘంట సింగన

   (g) నారాయణ కవి

   (h) హరిశ్చంద్రనలోపాఖ్యానం.

———————

**(DT04)**

M.A. DEGREE EXAMINATION, NOVEMBER 2021.

First Year

Telugu

STUDY OF TELUGU GRAMMAR, PROSODY AND POETICS

Time : Three hours | Maximum : 70 marks

1. క్రింది వానిలో ఐదు సూత్రాలకు వ్యాఖ్యలు రాయండి. $(5 \times 3 = 15)$

   (a) యరలవలు లఘువులని యలఘువులని ద్వివిధంబులగు

   (b) చేత, తోడ, వలనల కిత్వంబు సమాసంబులందగు

   (c) ఋకారాంతంబున కత్వంబును స్త్రీవద్భావంబునగు

   (d) సమాన పదంబునందు సంయోగంబు పరంబగునపుడెల్లచో ఖండ బిందువునకుం బూర్ణంబగు

   (e) ఉపయోగంబునం దాఖ్యాతకుందోడ వర్ణకంబగు

   (f) అకప్రత్యయాంతావ్యయంబు కళయ

   (g) కొన్ని యెడల నవర్ణంబు పరంబగునపుడు పూర్వ పదాంత్య డకారంబు నకారంబగు

   (h) విధాశబ్దంబు సంస్కృతంబునం బుంలింగంబునగు

   (i) ఒక్కొక్క చోజడంబు సప్తమికింబ్రథమయునగు

   (j) ద్వంద్వ బహ్రాణివాచక కృదంత శబ్దఘటితం బేకవచనాంతంబునగు.

2. క్రింది వానిలో ఐదు ప్రయోగాలకు లక్షణ పూర్వకంగా వివరణ రాయండి. $(5 \times 3 = 15)$

   (a) కందోయి

   (b) నృపాలురను

   (c) ఆత్మము

   (d) పగటిని

   (e) నాదునేరిమి

   (f) ప్రాణగొడ్డము

   (g) నెన్నడ

   (h) అర్ఘువు

   (i) చూపఋ

   (j) అన్నాదమ్ములు.

3. క్రింది వానిలో నాలుగు పారిభాషిక పదాలను వివరించండి. (4 × 4 = 16)

(a) తాలవ్యము

(b) గ్రామ్యము

(c) సంధి

(d) ఆమ్రేడితము

(e) కర్మాధారయము

(f) హేతువు

(g) ఉపయోగము

(h) సంప్రదానము

(i) అధికరణము

(j) సంబోధనము.

4. క్రింది వానిలో మూడింటిని సోదాహరణంగా వివరించండి. (3 × 4 = 12)

(a) ప్రాసమైత్రి ప్రాసము

(b) ప్రాది ప్రాసము

(c) బిందు ప్రాసము

(d) నిత్య సమాస యతి

(e) వర్గయతి

(f) మకారయతి

5. క్రింది వానిలో మూడింటిని సోదాహరణంగా వివరించండి. (3 × 4 = 12)

(a) విస్మయము

(b) శమము

(c) గ్లాని

(d) ధృతి

(e) అవహిత్థ

(f) త్రప

———————

**(DT05)**

M.A. DEGREE EXAMINATION, NOVEMBER 2021.

First Year

Telugu

MODERN TRENDS IN TELUGU POETRY

Time : Three hours Maximum : 70 marks

ఈ క్రింది వానిలో ఏవైనా ఐదు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

అన్ని ప్రశ్నలకు మార్కులు సమానం.

1. దేశభక్తి కవిత్వం పుట్టుక వికాసాలను వివరించండి.

2. సంఘ సంస్కరణ కవిత్వం తీరుతెన్నులను నిరూపించండి.

3. స్మృతి గీతాల పరిణామ వికాసాలను పేర్కొనండి.

4. అభ్యుదయ కవిత్వం ప్రాదుర్భావ వికాసాలను తెలపండి.

5. హేతువాదం పరిణామ వికాసాలను విశదీకరించండి.

6. దిగంబర కవిత్వ లక్షణాలను తెల్పి, దాని పరిణామాన్ని పరిశీలించండి.

7. విప్లవ కవిత్వం పుట్టుక వికాసాలను వివరించండి.

8. ప్రతీకవాద, అభివ్యక్తీకరణ వాదాలను గురించి తెలపండి.

9. నండూరి సుబ్బారావు గారు ఎంకి పాటలను తీర్చిదిద్దిన విధానాన్ని పేర్కొనండి.

10. క్రింది వానిలో రెండింటికి సమాధానాలు రాయండి :

    (a) నండూరి సుబ్బారావు

    (b) తుమ్మల సీతారామమూర్తి

    (c) జాషువ

    (d) కుందుర్తి.

---